చొప్పదండి: కొలిమికుంటలో గీత కార్మికుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి: ఆర్నకొండలో ద్విచక్ర వాహనదారుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గంగాధర: బూరుగుపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గులాబీ జోరు.. ప్రచార హోరు

- ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించిన బీఆర్ఎస్ శ్రేణులు
- పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి

గంగాధర: మంగపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి, నవంబర్ 15: మండలంలోని వెదురుగట్ట, కొలిమికుంట, ఆర్నకొండ గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు మల్యాల మహేందర్, ఉప సర్పంచ్ సత్తు తిరుపతి, మాజీ సర్పంచ్ నెరుమట్ల మల్లేశం, చొక్కల్ల కనకయ్య, పాక్స్ డైరెక్టర్ సత్తు నర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చొక్కల్ల తిరుపతి, వార్డు సభ్యులు సత్తు తిరుపతి, ఆకుల సురేశ్, నాయకులు సత్తు వీరమల్లు, చొక్కల్ల లక్ష్మణ్, ఎగొల్లపు రాజు, పోగుల రమేశ్, నెల్లి రమేశ్, సత్తు సత్యం, పాము ప్రభాకర్, మణిశంకర్‌రెడ్డి, వడ్లూరి భూమయ్య, రాపెల్లి ఐలయ్య, గట్టయ్య, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గంగాధర మండలంలో..

గంగాధర, నవంబర్ 15: మండలంలోని బూరుగుపల్లి, మంగపేట, గోపాల్‌రావుపల్లి, కురిక్యాల, ముప్పిడి నర్సయ్యపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పెండలోని పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాల ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, సర్పంచులు తోట వేదాంతి-మహిపాల్, రాసూరి మల్లేశం, నాయకులు చిలుముల సుధాకర్, రేగుల తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మల్యాల మండలంలో..

మల్యాల, నవంబర్ 15: మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి రవిశంకర్‌ను ఎమ్మెల్యేగా, సీఎంగా కేసీఆర్‌ను ప్రజలు ఆశీర్వదించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, జడ్పీటీసీ కొండపలుకుల రామ్మోహన్‌రావు, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ సుభాన్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, ఆర్‌బీఎస్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, సహకార సంఘాల అధ్యక్షులు ముత్యాల రాంలింగారెడ్డి, అయిల్నేని సాగర్‌రావు, బోయినపల్లి మధుసూదన్‌రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసం శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల మండలంలో..

కొడిమ్యాల, నవంబర్ 15: మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని గౌరాపూర్, నల్లగొండ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, బండ రవీందర్‌రెడ్డి, బొడ్డు రమేశ్, మ్యాక రవి, కాసాని లచ్చన్న పాల్గొన్నారు.

గంగాధర: మంగపేటలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మల్యాల: ముత్యంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కొడిమ్యాల: గౌరాపూర్‌లో..

రైతు సంక్షేమంపై అవగాహన లేని రేవంత్ రెడ్డి

మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి

చొప్పదండి, నవంబర్ 15: తెలంగాణలో రైతాంగం సంక్షేమంపై అవగాహన లేని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు 10 హెచ్‌పీ మోటర్‌కు మూడు గంటల విద్యుత్ సరిపోతుందని చెప్పడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి పేర్కొన్నారు. చొప్పదండిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు 2 హెచ్‌పీ, 3 హెచ్‌పీ మోటర్లతోనే వ్యవసాయం చేస్తున్నారనే ఈ విషయం రేవంత్ రెడ్డికి తెలియనట్లు ఉందన్నారు. 10 హెచ్‌పీ మోటర్‌కు సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని, దానిని పెట్టుకునే స్థోమత రైతులకు ఉండదనే విషయం తెలియకపోవడం విచారకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. కేసీఆర్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి కాంగ్రెస్, బీజేపీ నాయకులు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారన్నారు. చొప్పదండిలో సుంకె రవిశంకర్ అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బందారపు అజయ్‌కుమార్, డైరెక్టర్ ఏనుగు స్వామిరెడ్డి, మండల యువత అధ్యక్షుడు, డైరెక్టర్ మారం యువరాజు యాదవ్, భైరగోని ఆనంద్, వడ్లూరి భూమయ్య, దీటి మధు, ఇసుకమల్ల మధు, శ్రీనివాస్, రాజలింగయ్య, కాశీనాథం, వెంకటేశం, పావురం మహేశ్, నరేశ్ రావణ్ పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

చొప్పదండి, నవంబర్ 15: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ బుధవారం ముగిసింది. 18 మంది నామినేషన్లు దాఖలు చేయగా, ఒక నామినేషన్ తిరస్కరించగా, 17 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించారు. మంగళ, బుధవారం నిర్వహించిన నామినేషన్ల ఉపసంహరణలో స్వతంత్ర అభ్యర్థులు నాగిశేఖర్, కల్లెపల్లి అంజయ్య, తడగొండ మల్లేశం నామినేషన్లు ఉపసంహరించుకున్నారని, 14 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారని రిటర్నింగ్ అధికారి ప్రపుల్‌దేశాయ్ తెలిపారు.

క్రీడాకారుడికి సత్కారం

గంగాధర, నవంబర్ 15: థాయ్‌లాండ్, శ్రీలంక దేశాల్లో జరిగిన సెస్టోబాల్ గేమ్‌లో గంగాధర వివేకానంద పాఠశాల పూర్వ విద్యార్థి ఎడపెల్లి అనిల్ ఇండియా తరపున పాల్గొని ట్రైనేషన్ ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్‌ను సాధించాడు. బుధవారం గంగాధరలో అనిల్‌ను వివేకానంద పాఠశాల యాజమాన్యం, లయన్స్ క్లబ్ సభ్యులు శాలువాలతో సత్కరించారు. కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి, డైరెక్టర్ అనంతరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నర్సింగరావు, లయన్స్ క్లబ్ సభ్యులు ఉన్నారు.

అంజన్న ఆలయంలో నవీన్ మిట్టల్ పూజలు

మల్యాల, నవంబర్ 15: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో సీసీఎల్ఏ, సాంకేతిక విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో టంకశాల వెంకటేశం, స్థానాచార్యుడు కపీందర్ నేతృత్వంలో అర్చకులు నవీన్ మిట్టల్ దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాకార మండపంలో ఆలయ అధికారులు శేషవస్త్రంతో సత్కరించగా, అర్చకులు తీర్థ ప్రసాదం అందజేసి ఆశీర్వచనం చేశారు. జగిత్యాల అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఆర్డీవో మధు, తహసీల్దార్ మునీందర్, ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఆలయ ప్రధానార్చకులు జితేంద్రప్రసాద్, రామకృష్ణ, ఉప ప్రధానార్చకుడు చిరంజీవస్వామి, ఆర్ఐ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అంజన్న ఆలయ ఆవరణలో పూజలు చేస్తున్న సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ దంపతులు